సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 10 జూలై 2024
పేజీలు 8



30,000 'డాక్‌సేవక్' ఉద్యోగాలు 2లో...



# 'టెట్'కు సిద్ధంకండి..!


## APPSC, TGPSC జనరల్ స్టడీస్ ★ GENERAL ENGLISH

ఎకానమి 5లో...






జాగ్రఫీ 6లో...



కరెంట్ అఫైర్స్ 7లో...

పోటీ పరీక్షల ప్రత్యేకం

# కేటరింగ్‌కి వత్తావా...?



ఒక్కోసారి చిన్న చిన్న విషయాలే పెద్ద పెద్ద జీవిత పాఠాలు నేర్పుతాయి. 2019 ముచ్చట గోపి అని మా కాలేజ్‌లో డిగ్రీ, బి.ఏ. గ్రూప్‌లో ఒక విద్యార్థి ఉండేవాడు. అతనికి పుట్టుకతో వినికిడి లోపం ఉంది. అస్సలు వినపడదు. కాని క్లాస్‌కి శ్రద్ధగా వచ్చి బోర్డ్‌పై రాసేవి రాసిపెట్టుకునేవాడు. తనకి అమ్మలేదు, చనిపోయింది. తండ్రి సాధారణ కూలి. నెలలో గోపి 15రోజులు కాలేజికి వచ్చేవాడు. మిగిలిన 15 రోజులు వ్యవసాయ పనులకి ఆ మాటకి వస్తే ఏదో ఒక పనికి, ఏది దొరికితే ఆ పనికి వెళ్ళి పావలా సంపాదించుకునేవాడు. ఇందులో భాగంగా కేటరింగ్‌కి కూడా వెళ్ళేవాడు. అంతేకాదు టెన్ టు ఫైవ్ కాలేజీలో ఉండి సాయంత్రం 6 గం.ల నుండి 11 గంటల రాత్రి వరకు సినిమా హాళ్ళ వద్ద సైకిల్ పార్కింగ్, ఇంకా ఎగ్జిబిషన్‌ల వద్ద కూడా సైకిల్ పార్కింగ్‌లు చూసేవాడు. వాళ్ళిచ్చిన 200 రూపాయలు తీసుకొని వచ్చేవాడు.

గోపీ నాతో తరచుగా అంటుండేవాడు, 'సార్! నాతో పాటు కేటరింగ్‌కి వత్తావా? మూడు గంటలు చేస్తే మూడు వందలు వస్తాయి. నీకు డబ్బులు వద్దా?' అనేవాడు. తోటి విద్యార్థులు 'అరె సార్ రా! అలా పిలవకూడదు, ఆయన రారురా! అని తనకి సైగలతో చెప్పేవాళ్ళు. అయినా నన్ను రెండు రోజులకి ఒకసారి కేటరింగ్‌కి వత్తావా? సాయంత్రం ఫలానా చోట ఉంది, ఇదిగో ఈ రోజు మధ్యాహ్నం ఇక్కడుంది, వత్తావా? అనేవాడు. నిజానికి తన దృష్టిలో తాను నన్ను సీరియస్‌గానే పిలుస్తున్నాడు. తనకి సార్‌ని ఇలా కేటరింగ్‌కి వత్తావా? అని పిలవకూడదని తెలియదు. మంచి నిర్మలమయిన తెల్లటి మనసు తనది. తనకు తన గురించి ఎవరు ఏమనుకున్నా అనవసరం. ఎదుటివారు ఏమన్నా తనకి వినపడదు. బహుశా ఇదే ఇతనిని ఇలా భోళా మనిషిగా మార్చి ఉండవచ్చును.

ఇక వన్ ఫైన్ ఈవెనింగ్ నేను మా గోపీతో కలిసి రేపల్లె దగ్గర సజ్జావారిపాలెం అనే ఊళ్ళో జరిగిన ఒక పెళ్ళి కేటరింగ్‌కి వెళ్ళాను. గోపీ నాతో ఇలా అన్నాడు.. 'ఇదిగో నువ్వు ఈ పెద్ద పెద్ద అన్నపు బేసిన్‌లు మోయలేవు. ఇదిగో ఈ రసం బకెట్ తీసుకొని అడిగిన వారికి పెట్టు, కష్టమయితే కూర్చో, అది కూడా నేనే వడ్డిస్తానులే' అన్నాడు. నాకేమో ఒకపక్క టెన్షన్.. ఎందుకంటే గవర్నమెంట్ లెక్చరర్ అయి ఉండి వీడికేం పోయేకాలం అని తెలిసిన వారెవరైనా అనుకుంటారని నా టెన్షన్. పైపెచ్చు ఎవరూ గుర్తుపట్టకుండా ఉండాలని తలపై టోపీ పెట్టాను. దానిని కళ్ళ పైకి లాగాను. ఇక నా పనిలో నేనున్నాను. గోపీ చేస్తున్న పనిని ఎంజాయ్ చేస్తున్నాను. బంతి భోజనం మధ్య మధ్యలో రసం బకెట్ పక్కన పెట్టి గ్లాసుల్లో తాగే నీళ్ళందిస్తున్నాను. జనాలు మాత్రం గట్టిగా తింటున్నారు. ఎవరో రాజకీయ నాయకుడి కొడుకు పెళ్లి అనుకుంటాను. గట్టిగా ఈ కేటరింగ్ ప్రక్రియ మొత్తం నాలుగు గంటలకి పైనే సాగింది. సాయంత్రం గం.5-00లకి వెళ్ళిన వాళ్లం రాత్రి పదిగంటల పైనే అయింది. బాగా అలసిపోయాను. గోపీకి అలవాటు. నాకు కాదు కదా! కేటరింగ్ మొత్తం అయిపోయిన తరువాత మమ్మలను తీసుకెళ్ళిన మేస్త్రి మాకు ఒక్కోరి చేతిలో మూడు వందలు పెట్టి టి.వి.ఎస్. ఎక్కి వెళ్ళిపోయాడు.

ప్రోగ్రాం ముగిసింది. సరే గోపీ! ఓకేనా? నేను మరి వెళ్ళనా? అన్నాను. మళ్ళీ గోపి అన్నాడు 'సార్ రేపు మధ్యాహ్నం నాగాయలంకలో కేటరింగ్ ఉంది, వత్తావా?, ఈసారి 400 వస్తాయిలే' అన్నాడు. నాకు నవ్వొచ్చింది. ఎందుకంటే 'ఈరోజు ఇచ్చిన ఈ 300 నువ్వే తీసుకో గోపీ, తీసుకొని నువ్వేదో చెవి వినికిడి మిషన్ తెచ్చుకోవాలి అన్నావు కదా! ఆ డబ్బుల్లో ఈ 300 కూడా చేర్చుకో' అని చెప్పి ఇంటికి వచ్చేసాను. దారి వెంబడి నాకు చాలా సంతోషం వేసింది. ఎందుకంటే ఈ రోజు నేను నా గవర్నమెంట్ జీతానికి అదనంగా 300 రూపాయలు సంపాదించాను, అవి గోపీకి ఉపయోగపడ్డాయి. తర్వాత ట్రాన్స్‌ఫర్‌లో నేను ఆ కాలేజీ వదిలేసి మరొక కాలేజీకి వచ్చేసాను. ఇపుడు గోపీ వినికిడి యంత్రంతో పిజి కూడా పూర్తి చేసాడు. సెకెండరీ గ్రేడ్ టీచర్‌గా ట్రయినింగ్ చేస్తున్నాడు.

ఇంత నేను చెప్పటానికి కారణం ఒక డిగ్రీ విద్యార్థి నాకు ఎన్నో జీవన పాఠాలు నేర్పాడు. నేను పాఠ్యాంశాలు నేర్పడం కాదు, తను నాకు ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. నేను ఆ కాలేజీలో చేసిన రెండేళ్ళు ముఖ్యంగా గోపీతోనే ఎక్కువగా గడిపేవాడిని. నిజానికి చెప్పాలంటే గోపీతో నా డిగ్రీ చదివిన రోజులను పోల్చు కునేవాడిని. ఒక వ్యక్తి రాటు తేలటానికి అతనికి తగిలే ప్రతి రాయి దెబ్బ కారణం. గోల్డెన్ స్పూన్‌తో పుట్టిన వారికి నాకు తెలిసి పెద్దగా కష్టాలు తెలియవు. తాతలో, ముత్తాతలో, తండ్రులో రాత్రి పగలు కష్టపడి తమ శ్రమను, చెమటను రక్తంగా మార్చి సంపాదిస్తారు. కాని మరి వారసులో.... సోమరులవుతారు. సొసైటీలో కూడా చూడండి. కష్టం తెలియని వాళ్ళే ఎక్కువగా ఖర్చు పెట్టేస్తుంటారు. కష్టం తెలిసిన వారు కూడా ఖర్చు పెడతారు. కానీ ప్రాధాన్యాలను బట్టి ఖర్చు చేస్తారు.

ఒక డిగ్రీ విద్యార్థి నాకు ఎన్నో జీవన పాఠాలు నేర్పాడు. నేను పాఠ్యాంశాలు నేర్పడం కాదు, తను నాకు ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. నేను ఆ కాలేజీలో చేసిన రెండేళ్ళు ముఖ్యంగా గోపీతోనే ఎక్కువగా గడిపేవాడిని. నిజానికి చెప్పాలంటే గోపీతో నా డిగ్రీ చదివిన రోజులను పోల్చు కునేవాడిని.
ఒక వ్యక్తి రాటు తేలటానికి అతనికి తగిలే ప్రతి రాయి దెబ్బ కారణం.



ఈ రోజున చూడండి. కార్పొరేట్ షాపులొచ్చాయి. చేతిలో కార్డులున్నాయి. నొప్పి తెలియకుండా ఇష్టం వచ్చి నన్ని వస్తువులు కొనేసి కార్డు గీకేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు పోటీపడి ఇష్టారాజ్యంగా కొనేసి ఇంటిని నింపేస్తున్నారు. కారణం ఏమిటో తెలుసా? చేతినుండి డబ్బులు లెక్క వేసి ఇవ్వాలంటే కొద్దో గొప్పో పెయిన్ ఉంటుంది. కానీ కార్డు కదా! నొప్పి తెలియడం లేదు.

43 సంవత్సరాలు టీచర్‌గా సర్వీస్ చేసిన నా కన్న తండ్రి తరచుగా తాను బతికివున్న కాలంలో నాతో ఇలా అనేవారు...'అరే అబ్బాయి , మనం తొడిగే బట్టలు మనకి కాదు, చూసే వాళ్ళకి నచ్చాలి' .. కానీ అప్పట్లో అది చాదస్తం అనిపించేది. మా నాన్న ఎప్పుడూ ఏదో ఒక గుడ్డ తీసుకొని అస్తమానం ఇంట్లో గచ్చు తుడుస్తూ ఉండేవాడు. ఏంది నాన్న! నీ చాదస్తం అనే వాడిని. కాదురా! నీటి చుక్కలు అక్కడక్కడ పడి ఉన్నాయి, వాటిపై కాలు వేస్తే జారి పడతార్రా అనేవాడు. పో! నాన్న, నువ్వూ...నీ చాదస్తపు పనులు అనేవాడిని. ఇపుడు నేను అదేపని చేస్తున్నాను. నా కొడుకు నాతో ఇదే చాదస్తం అంటున్నాడు.

మీరు నమ్మరు. నాకు ఒక్కోసారి భయం వేస్తుంది. రోడ్డు వెంబడి ఒకబైకుపై ముగ్గురేసి కుర్రోళ్ళు దూక్కుంటూ వెళ్తున్నారు. పర్టిక్యులర్‌గా మా ఉమెన్స్ కాలేజీ ముందుకు వచ్చేటప్పటికి ఒక్కసారిగా బండి ముందు చక్రం పైకెత్తేసి చంద్రమండలానికి వెళ్ళినట్టు వెళ్తున్నారు. మరి ఆ జోష్‌కి కారణం ఉమెన్స్ కాలేజీనా? లేదా కొంపదీసి ఏదయినా మత్తు పదార్థాల ప్రభావమా? అర్థం కావడం లేదు. అందుకనే మా కాలేజీ ముందు గట్టి పోలీస్ బందోబస్తు పెట్టించాము. స్పీడుగా బైక్ నడిపి, కంట్రోల్ కాక కిందపడతారు ఫలితంగా, కాలో, చెయ్యో విరుగుతుంది! మళ్ళీ ఏడవాలసింది తల్లిదండ్రులే కదా!

అందుకనే నేనంటాను, యవ్వనం ఆకాశంలో మెరుపు లాంటిది. అది క్షణికం. అనంతరం ఆకాశమంత జీవితం ఉంది. ఆ జీవితానికి పిడుగులున్నాయి, వర్షం ఉంది. ఎర్రటి ఎండ ఉంది, చల్లటి వెన్నెల ఉంది. వీటన్నింటినీ ఫీలయ్యేదే మనుషులు కదా! ఇక గాలీ, వాన మంచి పోటు మీద ఉంది. గాలి చెవులను చీలుస్తుంది. పెద్ద తుఫాను. పొద్దుననంగ కూలికి వెళ్ళిన భర్తను వెదకటానికి తమ పక్కింటి కుర్రాడిని తోడు తీసుకొని ఎలాగొలా అష్టకష్టాలు పడి భర్తను చేరుకుంటే ఆభర్త తన భార్యతో ఈ బాబు నీకెప్పటినుండి తెలుసు అన్నాడనుకోండి, మన జీవితానికి అర్థం ఏముంది?

కనుకనే ఈర్ష్య, పౌరుషం, ఇగోలను ఎర్రటి నిప్పు కణాల్లో కాల్చి పారేయాలి. నిజమయిన మనుషుల్లా నిలబడాలి. అపుడే **ఎద్దు చనిపోతే ఎముక మిగులుతుంది. మనిషి చనిపోతే మాట మిగులుతుంది.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## 30,000 డాక్ సేవక్ ఉద్యోగాల భర్తీ..!


GDS: Gramin Dak Sevak

**దేశ వ్యాప్తంగా వివిధ పోస్టల్ సర్కిళ్లలో భారీ సంఖ్యలో గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ సిద్ధంగా ఉంది. ఈ ఉద్యోగాలను ఎలాంటి పరీక్ష లేకుండా 10వ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా భర్తీ చేస్తారు.**

సాంకేతిక కారణాల వల్ల ఆలస్యయైన ఈ నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్నది. ప్రతి సంవత్సరం లానే ఈ ఏడాది భారీ సంఖ్యలోనే ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం ఈసారి 30,000 ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. 10వ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగానే ఈ నియామకాలు చేపడతారు.

**అర్హతలు-ఇతర సమాచారం....**

- అభ్యర్థుల వయసు 18-40 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- ఈ పోస్టులకు ఎంపికైనవారు బ్రాంచ్‌పోస్టు మాస్టర్ , అసిస్టెంట్‌బ్రాంచ్‌పోస్టు మాస్టర్ , డాక్ సేవక్ హోదాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుంది.
- పోస్టులను బట్టి రూ.పది వేల నుంచి రూ.పన్నెండు వేల వరకు ప్రారంభ వేతనం ఉంటుంది.
- పోస్టులకు ఎంపికైనవారు రోజుకు నాలుగు గంటలు పనిచేస్తే సరిపోతుంది.
- ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన సేవలకు గానూ ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో బీపీఎం/ ఏబీపీఎం/ డాక్ సేవక్‌లకు ప్రోత్సాహం అందిస్తారు.
- ఈ పోస్టులకు ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
- త్వరలో పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదలైన రీజియన్ల వారీగా ఖాళీలు, ముఖ్యమైన తేదీల వివరాలు తెలుస్తాయి.
- వివరాలను https://indiapostgdsonline.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.




## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష వాయిదా!

జులై 28న నిర్వహించాల్సిన ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా పడింది. పాలనా కారణాలతో పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ఏపీపీఎస్సీ తన ప్రకటనలో పేర్కొంది. పరీక్షను మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ తరువాత ప్రకటిస్తారు. ఈ సారి గ్రూప్ 2 సిలబస్‌లో మార్పులు, ఎన్నికల ప్రక్రియ వల్ల సమయం సరిపోలేదని కొందరు అభ్యర్థులు మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలంటూ గత కొంతకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మెయిన్స్ పరీక్ష వాయిదా పడటంతో పరీక్ష సన్నద్ధతకు మరింత సమయం లభించిందని ఈ అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

899 పోస్టుల భర్తీకి 2023 డిసెంబర్ 7న ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు ఫిబ్రవరి 25వ తేదీన ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా ఏప్రిల్ 10న ఫలితాలు వెలువడ్డాయి. 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు 92,250 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు.




# టెట్‌కు సిద్ధంకండి...

**16,347 పోస్టులతో ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ సిద్ధమైంది. టెట్ పరీక్షలో అర్హత సాధిస్తేనే డీఎస్సీ రాసేందుకు వీలు ఉంటుంది. ఇప్పటికే గత ఫిబ్రవరిలో టెట్ నిర్వహించినప్పటికీ మరో సారి నోటిఫికేషన్ రావటం, నూతనంగా డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులు, గతంలో టెట్‌లో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులతో పాటు తమ స్కోరు మెరుగు పరచు కోవాలనుకునే వారికి ప్రస్తుత టెట్ నోటిఫికేషన్ ఓ సువర్ణావకాశం, ఈ నేపథ్యంలో టెట్ 2024 పరీక్ష విధానం.. సిలబస్‌లో ఎలాంటి అంశాలు ఉంటాయి...? అర్హత మార్కులు, తదితర వివరాలు తెలుసుకుందాం..**

ఏపీ టెట్ జులై నోటిఫికేషన్ వచ్చేసింది. జులై3వ తేదీ నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 3వ తేదీ వరకు ఆన్‌లైన్ లో అప్లయ్ చేసుకోవచ్చు. పూర్తి వివరాలను https://aptet. apcfss.in, http://cse. ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య వివరాలు**

- టెట్‌ను పేపర్-1ఎ, 1బి, పేపర్-2ఎ, 2బిల పేరుతో మొత్తం నాలుగు పేపర్లుగా నిర్వహించనున్నారు.
- పేపర్-1ఎ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉపాధ్యాయులుగా బోధించాలనుకునే వారు రాయాల్సిన పరీక్ష.
- పేపర్-1బి అనేది ఒకటి నుంచి 5వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేయాలనుకునే వారు రాయాల్సి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో టీచర్లకు ఈ పేపర్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా దీన్ని ప్రవేశ పెట్టారు.
- పేపర్-2ఎ ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్‌గా బోధించాలనుకునే వారు ఉత్తీర్ణత సాధించాల్సిన పేపర్.
- పేపర్-2బి ఆరు నుంచి 8వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా బోధించాలనుకునే వారు అర్హత సాధించాల్సి ఉంటుంది.
- లాంగ్వేజ్ టీచర్ పోస్ట్‌లకు దరఖాస్తు చేసుకున్న వారు సదరు లాంగ్వేజ్ ఆప్షనల్ సబ్జెక్టుగా బ్యాచిలర్ డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియెంటల్ లాంగ్వేజ్ ఉత్తీర్ణులవ్వాలి. లేదా సంబంధిత లాంగ్వేజ్‌లో పీజీ ఉత్తీర్ణతతో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు లేదా సదరు లాంగ్వేజ్ మెథడాలజీతో బీఈడిలో ఉత్తీర్ణత తప్పనిసరి.

**పరీక్ష విధానం:**

- ఏపీ టెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. రోజుకు రెండు సెషన్లలో ఉంటుంది. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలను ఎంపిక చేశారు. రాష్ట్రం బయట ఉన్నవారి కోసం సెంటర్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు.

పరీక్ష ఫీజు: రూ.750.

దరఖాస్తువిధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**ఇలా అప్లై చేసుకోండి....**

- అర్హత గల అభ్యర్థులు మొదటగా అధికారిక వెబ్ సైట్ https://aptet.apcfss.in లోకి వెళ్లాలి.
- Payment అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మొదటగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి.
- పేమెంట్ ప్రక్రియ పూర్తి అయితే లాగిన్ ఐడీ క్రియేట్ అవుతుంది.
- ఈ లాగిన్ వివరాలతో మీ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.
- ఫొటో, సంతకంతో పాటు కావాల్సిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- సబ్మిట్ బటన్ పై నొక్కి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి అప్లికేషన్ ఫారమ్‌ను పొందవచ్చు. హాల్ టికెట్ల సమయంలో అప్లికేషన్ నెంబర్ అవసరపడుతుంది.

**సిలబస్, పరీక్షా విధానం**

- టెట్ పేపర్1ఎ, 1బి, పేపర్2ఎ, 2బిలను 150 మార్కులకు నిర్వహిస్తారు.
- అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది.
- ఏపీ టెట్‌లోని అన్ని పేపర్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా కనీస ఉత్తీర్ణత మార్కులు పొందాలి. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు.
- టెట్ లో మార్కులకు డీఎస్సీలో వెయిటేజ్ ఉంది. 20 శాతం మార్కులు డీఎస్సీలో యాడ్ అవుతాయి. టెట్ ,డీఎస్సీ రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.



**విభాగాలు మార్కుల వివరాలు...**

**పేపర్-1ఎ, -1బి :**

- పేపర్-1ఎ, పేపర్-1బిలను అయిదు విభాగాల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు.

**చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ:** లాంగ్వేజ్-1, లాంగ్వేజ్-2, మ్యాథమేటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో విభాగం నుండి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. లాంగ్వేజ్-1 సబ్జెక్ట్ కింద తెలుగు, ఉర్దూ, హిందీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ లాంగ్వేజ్‌లను ఎంచుకోవచ్చు.

**పేపర్-2ఎ :**

ఈ పేపర్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-1 : 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-2, ఇంగ్లీష్ : 30 ప్రశ్నలు - 30 మార్కులు, సంబంధిత సబ్జెక్ట్ : 60 ప్రశ్నలు-60 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు - 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో విభాగంగా నిర్వహించే సంబంధిత సబ్జెక్ట్ విషయంలో... మ్యాథమాటిక్స్ & సైన్స్ టీచర్స్ అభ్యర్థులు మ్యాథ్స్ & సైన్స్ విభాగాన్ని, సోషల్ టీచర్లు సోషల్ స్టడీస్ విభాగాన్ని, లాంగ్వేజ్ టీచర్లు సంబంధిత లాంగ్వేజ్‌ను ఎంచుకొని పరీక్ష రాయాలి.

**పేపర్-2బి :**

పేపర్-2బిని కూడా పేపర్-2ఎ మాదిరిగా నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. మొదటి మూడు విభాగాలు పేపర్-2ఎ లోనివే ఉంటాయి. నాలుగో విభాగంగా డిజెబిలిటీ స్పెషలైజేషన్ సబ్జెక్ట్ & పెడగాజీ ఉంటుంది. ఈ విభాగంలో 60 మార్కులకు - 60 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం నాలుగు విభాగాలు కలిపి 150 ప్రశ్నలతో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగో విభాగంలో అభ్యర్థులు తాము స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు లో చదివిన సబ్జెక్ట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. అన్నిపేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2.30 గం.ల సమయం ఉంటుంది.

**అర్హతలు ....**

- టెట్ పేపర్1-ఎకు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 1-బికు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 2-ఎ కు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్2-బికు 50శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత లో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. దీనికి సంబంధించిన పూర్తి వివ రాలకు http://cse.ap.gov.inవెబ్‌సైట్ చూడండి.

టెట్ రాసే అభ్యర్థుల అర్హతల గతంలో ఉన్న పలు నిబంధనలను మార్పులు చేశారు. ఇవి 2024 ఫిబ్రవరి టెట్ నుంచీ అమలులోకి వచ్చాయి. 1వ తరగతి నుంచి 5 వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లకు నిర్వహించే టెట్-1 పేపర్‌కు రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ), నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (బీఈఎల్ఈడీ) చేసిన వారే అర్హులని తెలిపింది. అంతేకాకుండా పేపర్ 1 రాసే అభ్యర్థులు ఇంటర్మీడియెట్‌లో 50శాతం మార్కులు సాధించి ఉండాలి. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగు లకు టెట్ పేపర్-2ఏ రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరి అనే నిబంధన ఉంది. దీన్ని సవరించి ఆ మార్కులను 40శాతానికి తగ్గించింది. గతంలో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించి, డీఎస్సీ, టెట్ కలిపి 100 మార్కులకు పరీక్ష నిర్వహించారు. టీజీటీ వారికి ఇంగ్లిష్ లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు.

**టెట్‌లు అర్హత సాధించాలంటే....**

టెట్‌లో అర్హతకు ఓసీ అభ్యర్థులు 60శాతం (90 మార్కులు) బీసీ అభ్యర్థులు 50శాతం (75 మార్కులు), ఎస్సీ,ఎస్టీ,పీహెచ్ అభ్యర్థులు 40శాతం (60 మార్కులు) సాధించాలి.

- డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.
- టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.
- అభ్యర్థులు 750 రూపాయలను అప్లికేషన్ ఫీజు కింద చెల్లించాలి.
- హాల్ టికెట్లను 25-7- 2024వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
- ఇతర వివరాలు, సందేహాలకు ఈ కింది హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. 9505619127, 9705655349,8121947387, 8125046997

**మంచి మార్కులకు సూచనలు:**

- చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం, నాయకత్వం, గైడెన్స్, కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి.
- లాంగ్వేజ్-1లో స్కూలుస్థాయిలో తెలుగుసబ్జెక్ట్ పుస్తకాలతో పాటు తెలుగు బోధన పద్ధతులను చదవాలి.
- ఇంగ్లీష్‌లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్స్, డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ స్పీచ్, డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్, వొకాబులరీ.. మొదలైన అంశాలపై అవగాహన తో చదవాలి.
- మ్యాథమేటిక్స్& ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ కు పేపర్-1 లో ప్రాథమిక అంశాలపై ఒకటి నుండి అయిదో తరగతి స్థాయి వరకు, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నల క్లిష్టత ఇంటర్ స్థాయిలో ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ పేపర్‌లో సైన్స్‌తోపాటు సమకాలీన అంశాలపైనా ప్రశ్నలు ఉంటాయి.
- సైన్స్‌కు పేపర్-2 కోసం ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలుచదవాలి.
- సోషల్ స్టడీస్ ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను చదవాలి. సివిక్స్‌కు సంబంధించి తాజా అంశాలు చదవాలి.
- మెథడాలజీ విభాగంలో ప్రధానంగా బోధనా పద్ధతులు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎమ్), బోధన ఉద్దేశాలు, విలువలు, లక్ష్యాలను చదవాలి. పేపర్-1,పేపర్-2లో సిలబస్ అంశాలు ఒక్కటే అయినా, వాటి క్లిష్టత స్థాయిలో తేడా ఉంటుంది. దీన్ని గుర్తించి ప్రిపరేషన్ చేయాలి.
- గత ప్రశ్నాపత్రాలను సాధించటం ద్వారా ఏఏ అంశాలలో ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో తెలుస్తుంది. దీనికనుగుణంగా ప్రిపరేషన్ మలుచు కోవాలి.
- ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే విజయం మీదే..!

**ఏపీ టెట్ 2024 ముఖ్య తేదీలు:**

- ఏపీ టెట్ నోటిఫికేషన్ - 2-7-2024.
- దరఖాస్తులు ప్రారంభం - 3-7-2024.
- దరఖాస్తులకు తుది గడువు - 3-8-2024
- ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ- 3-8-2024
- టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ - 19-9-2024
- హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ - 22-9-2024
- టెట్ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ - 3-10-2024 నుంచి 20-10-2024 వరకు రెండు సెషన్స్‌లో
- టెట్ ప్రాథమికకీ 4-10-2024న విడుదల చేస్తారు. ఈ కీపై అభ్యంతరాలను 5-10-2024 వరకు స్వీకరిస్తారు.
- టెట్ తుది కీని 27-10-2024న రిలీజ్ చేస్తారు.
- 2-11-2024న టెట్ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

(టెట్‌కు 90రోజులు, తరువాత డీఎస్సీకి 90 రోజులు ప్రిపరేషన్‌కు సమయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటంతో గత షెడ్యూల్‌లో మార్పులు చేసి పై షెడ్యూల్ జారీ చేశారు.)

# APPSC TGPSC జనరల్ స్టడీస్ PREVIOUS PAPERS

## TGPSC Group-I GENERAL STUDIES (Prelims)

(గత వారం తరువాయి...)

**54. ఈ క్రింది వాటి స్థాపన కాలక్రమానుసారంగా వ్రాయుము -:**

ఎ. మాతంగి సభ    బి. అరుందతీయ మహాసభ
సి. అంబేద్కర్ యూత్‌లీగ్
డి. మున్నూరు కాపు మహాసభ
సరైన క్రమాన్ని ఎంచుకోండి :
1. ఎ,బి,డి,సి    2. సి,బి,ఎ,డి
3. బి,సి,డి,ఎ    4. సి,డి,బి,ఎ

**55. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :**

ఎ. శాతవాహనుల తర్వాత కాలంలో మాత్రమే సమాజములో చాతుర్ వర్ణ వ్యవస్థ రూపొందుకున్నది.
బి. శాతవాహనుల కాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనుసరించబడలేదు.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. బి మాత్రమే    2. ఎ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కావు
4. ఎ మరియు బి రెండూ

**56. బౌద్ధ ప్రార్థనా మందిరమును ఏమందురు?**

1. విహార    2. స్థూప
3. ఆరామ    4. చైత్య

**57. ఇక్ష్వాకు శ్రీశాంతమూలునికి సంబంధించి ఈ క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :**

ఎ. ఇతడు వైదిక మతమును పోషించెను.
బి. జగ్గయ్యపేటలోఅశ్వమేధ యజ్ఞము నిర్వహించెను.
సి. బౌద్ధ సంఘమునకు మరియు జైన బసదిలకు హిరణ్యములను దానమొసగెను.
డి. ఇతడు మహాసేన విరూపాక్షకుని యొక్క భక్తుడు.
పై వాఖ్యలలో ఏవి సరైనవి కావు?
1. బి మరియు సి    2. ఎ మరియు బి
3. సి మరియు డి    4. బి మరియు డి

**58. మహాలక్ష్మి పథకం క్రింద గృహ అవసరాల నిమిత్తం ఎల్.పి.జి. గ్యాస్ సిలండర్లను సబ్సిడీ ధరలకు సరఫరా చేయడం దానికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి.**

ఎ. ఈ పథకం తెల్ల రేషన్ కార్డు కలిగియున్న వారికే వర్తిస్తుంది.
బి. ఈ పథకం అమలుకు అవసరమైన డబ్బును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (ఓఎమ్‌సి)లకు వార్షిక ప్రాతిపదికన బదిలీ చేస్తుంది.
సి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ లు లబ్దిదారులకు చెల్లించవలసిన సబ్సిడీలను ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పద్ధతిలో చెల్లిస్తారు.
డి. గ్యాస్ సిలండర్ల సంఖ్య ఎంత అనేది గృహ యజమాని గత ఐదు సంవత్సరాల కాలం లో సగటున వాడిన దాని పరిమితిపై ఆధారపడి ఉంటుంది.
పై వ్యాఖ్యలలో ఏవి సర్తెనవి?
1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ,బి,సి మరియు డి
3. ఎ మరియు డి మాత్రమే
4. ఎ మరియు సి మాత్రమే

**59. తెలంగాణ ప్రభుత్వ గృహజ్యోతి పథకానికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి :**

ఎ. అన్ని రకాల గృహ యజమానులు / లబ్దిదారులు గృహ అవసరాలకైన లేదా చిరువ్యాపార నిమిత్తమైన నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఎలక్ట్రిసిటీ (విద్యుత్)వినియోగానికి అర్హులు.
బి. ఈ పథకం క్రింద పొందవలసిన సబ్సిడీ వివరాలు ప్రతినెల 20వ తేదీ లోపు డిస్కంలు పంపిస్తే, దాని ప్రకారం ప్రభుత్వం సబ్సిడీ ధనాన్ని డిస్కంలకు విడుదల చేస్తుంది.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి?
1. బి మాత్రమే    2. ఎ మాత్రమే
3. ఎ, బి రెండూ కావు    4. ఎ ,బి రెండూ

**60. క్రింది నీటి పారుదల ఎత్తిపోతల / ఆనకట్టని నదులతో జతపరచండి :**

| జాబిత 1<br>నీటిపారుదల ఎత్తిపోతల/ ఆనకట్ట పథకం | జాబిత 2<br>నది |
|---|---|
| ఎ. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం | 1. గోదావరి |
| బి. నిజాం సాగర్ ప్రాజెక్టు | 2. కృష్ణా |
| సి. జె.చొక్కారావ్ దేవాదుల ఎత్తిపోతల పథకం | 3. పెన్ గంగా |
| డి. చనక-కొరాట ఆనకట్ట | 4. మంజీర |

సరైన సమాధానం ఎంచుకొనుము
1. ఎ-2, బి-1, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-2, బి-4, సి-1, డి-3

**61. తెలంగాణ ప్రభుత్వ స్పేస్ టెక్ ఫ్రేమ్ వర్క్ ఏప్రిల్ 2022 ప్రకారం క్రింది వాటిలో ఏది స్పేస్ మార్కెట్ విలువ గొలుసు (స్పేస్ మార్కెట్ వాల్యూ చెయిన్) లో భాగము?**

ఎ. టెలిపోర్టు మరియు మిషన్ కంట్రోల్ లాంటి సేవల ప్రారంభం
బి. ఉపగ్రహ నిర్మాణం / లాంచర్ (ప్రయోగ నౌక) నిర్మాణం
సి. ఉపగ్రహ కార్యకలాపాలు, సామర్థ్య సేవలు
డి. కక్ష్యలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. బి,సి,డి మాత్రమే    2. ఎ,బి, సి మాత్రమే
3. బి , సి మాత్రమే    4. ఎ,బి,సి, డి

**62. జాతీయ ఆహారభద్రత చట్టం 2013 (ఎన్ఎఫ్ యస్ ఏ)కు సంబంధించి క్రింది వాక్యాలలో ఏది/ ఏవి ఒప్పు?**

ఎ. ఇది మొత్తం గ్రామీణ జనాభాలో 75% వరకు కవరేజిని అందిస్తుంది.
బి. ఇది రెండు విభాగాల లబ్దిదారులు అనగా అంత్యోదయ అన్న యోజన (ఎఎవై) గృహస్తులు మరియు ప్రాధాన్యత కలిగిన గృహస్థులకు వర్తిస్తుంది.
సి. గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లుల స్థానిక అంగన్ వాడిలలో ఉచిత భోజనం మరియు ప్రసూతి ప్రయోజనాలు పొందటానికి అర్హులు కాదు.
డి. దీనిలో మధ్యాహ్న భోజన పథకం మాత్రమే ఉంది.
సరైన సమాధానం ఎంచుకొనుము
1. బి మాత్రమే    2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ , డి మాత్రమే    4. ఎ,బి,సి , డి

**జవాబులు :**
54)1, 55)2, 56)4, 57)4, 58)2, 59)1, 60)4, 61)1, 62)2

## APPSC Dy EO GENERAL STUDIES

(గత వారం తరువాయి...)

**39. గుప్త సామ్రాజ్యం యొక్క శిధిలాల నుండి పెరిగిన అన్ని రాష్ట్రాలలో, మహారాజా ధరపట్ట మరియు గుహసేనుల పాలకులు గల రాజ్యం ఏది?**

1. వలభి యొక్క మైత్రకాలు
2. కనౌజ్ యొక్క యశోధర్మన్
3. కనౌజ్ యొక్క మౌఖారీలు
4. తానేసర్ యొక్క పుష్యభూతీలు

**40. ఈ రాజులలో భారతదేశ చరిత్రలో బౌద్ధులు మరియు బ్రాహ్మణులకు మతపరమైన అర్హతను పొందేందుకు పన్ను రహిత భూమిని మంజూరు చేసిన తొలి రాజు ఎవరు?**

1. పార్థ్వన్ రాజులు    2. శాతవాహనుల రాజులు
3. కుషాణ రాజులు    4. శాక రాజులు

**41. అబుల్ ఫజల్ అక్బరు నామా అనే పేరుతో అక్బర్ పాలనా చరిత్రను ఎన్ని సంపుటాలలో వ్రాసాడు?**

1. రెండు    2. మూడు
3. నాలుగు    4. అయిదు

**42. చోళ రాజుల గురించి క్రింది వాటిలో సరైనది ఏది?**

1. చోళ సామ్రాజ్యాన్ని రాజేంద్ర 1 స్థాపించాడు
2. ఆదిత్య 1 విజయాలయ తరువాత సామ్రాజ్యానికి పాలకుడు అయ్యాడు.
3. ఆదిత్య 1ను గంగానది విజేత అని పిలుస్తారు.
4. విజయాలయకు గంగైకొండ అనే బిరుదు లభించింది.

**43. 1526లో బాబర్ పానిపట్టు వద్ద ఢిల్లీ సుల్తాన్ ఇబ్రహీం లోడిని ఓడించి .............లను స్వాధీనం చేసుకున్నాడు.**

1. ఢిల్లీ మరియు ఆగ్రా    2. ఢిల్లీ మరియు కాన్పూర్
3. ఆగ్రా మరియు కాన్పూర్
4. ఢిల్లీ మరియు అలహాబాద్

**44. క్రింది 1 మరియు 2 నిలువు వరుసలను జత పరిచి ఇచ్చిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| వరుస 1<br>(ఢిల్లీ సుల్తాన్) | వరుస 2<br>(పాలనా కాలం) |
|---|---|
| ఎ. జలాలుద్దీన్ ఖిల్జీ | 1. 1451-1489 |
| బి. మహమ్మద్ తుగ్లక్ | 2. 1414-1421 |
| సి. ఖిజర్ ఖాన్ | 3. 1324-1351 |
| డి. బహ్లూల్ లోడి | 4. 1290-1296 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-4, బి-3, సి-1, డి-2
4. ఎ-4, బి-3, సి-2, డి-1

**45. వీటిలో ఏ రాజ్యం యొక్క భూభాగాన్ని తొండై మండలం అని పిలుస్తారు?**

1. చాళుక్య రాజ్యం    2. కాకతీయ రాజ్యం
3. శాతవాహన రాజ్యం    4. పల్లవరాజ్యం

**46. కింది నదులలో టిబెట్‌లో త్సాంగ్‌పో అని పిలువబడేది ఏది?**

1. గంగ    2. జీలం
3. బ్రహ్మపుత్ర    4. మహానది

**47. భారతీయ నదులు .............. ప్రధాన సమూహాలుగా విభజించబడ్డాయి.**

1. రెండు    2. మూడు
3. ఐదు    4. ఆరు

**48. భారతదేశంలోని ఈ రాష్ట్రాల్లో లోక్‌తక్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?**

1. అస్సాం    2. మిజోరాం
3. మణిపూర్    4. త్రిపుర

**49. మహొగని, ఎబోని మరియు రోజ్‌వుడ్ ........ యొక్క ప్రధానమైన వృక్షాలు**

1. ఉష్ణమండల ఆకురాల్చే అడవి
2. పర్వత వృక్షసంపద
3. ఉష్ణమండల సతత హరిత అడవులు
4. మడ అడవులు

**50. కింది వాటిలో భారతదేశ భౌతిక లక్షణాలకు సంబంధించి సరైనది ఏది?**

1. శివాలిక్ శ్రేణులు ప్రధానంగా అత్యంత కుదించబడి సవరణ శిలలతో కూడి ఉంటాయి.
2. మహా హిమాలయాల మడతలు ప్రకృతిలో సౌష్టవంగా ఉంటాయి.
3. హిమాలయాలు దాని రాఖాంశ పరిధిలో నాలుగు సమాంతర శ్రేణులను కలిగి ఉంటాయి.
4. 6,000 మీటర్ల సగటు ఎత్తుతో ఎత్తైన శిఖరాలతో కూడిన అత్యంత అవిచ్చిన్న శ్రేణి హిమాద్రి

**51. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) యొక్క ఐదవ విడత ప్రకారం, భారతదేశంలో జనాభా లింగ నిష్పత్తి (1000 మంది పురుషులకు స్త్రీలు) ..........గా అంచనా వేయబడింది.**

1. 1005    2. 1010
3. 1015    4. 1020

**52. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత రేటు ఎంత?**

1. 71.04%    2. 72.04%
3. 73.04%    4. 74.04%

**53. నేపాల్ జాతీయ జనాభా మరియు గృహ గణన 2021 ప్రకారం నేపాల్‌లో నమోదు కాని 5 సంవత్సరాల మరియు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల జనన శాతం ఎంత?**

1. 26%    2. 36%
3. 46%    4. 56%

**54. పాకిస్తాన్ ఆర్థిక సర్వే 2022/23 ప్రకారం లేబర్ ఫోర్స్ సర్వే 2020-21 ప్రకారం పాకిస్తాన్ అక్షరాస్యత రేటు**

1. 62.8%    2. 61.8%
3. 60.8%    4. 59.8%

**55. క్రింది 1 మరియు 2 నిలువు వరుసలను జత పరచి ఇచ్చిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి**

| వరుస 1<br>(మతం) | వరుస 2<br>(2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా) |
|---|---|
| ఎ. సిక్కులు | 1. 1.7% |
| బి. క్రైస్తవులు | 2. 2.3% |
| సి. బౌద్ధులు | 3. 0.4% |
| డి. జైనులు | 4. 0.7% |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-1, బి-2, సి-4, డి-3
3. ఎ-2, బి-1, సి-4, డి-3
4. ఎ-2, బి-1, సి-3, డి-4

**56. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నేలలను రెగర్స్ లేదా వెర్టిసోల్స్ అని కూడా పిలుస్తారు?**

1. ఎర్ర నేలలు    2. స్కెలటాల్ నేలలు
3. నల్లనేలలు    4. లాటరిటిక్ నేలలు

**57. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఎత్తైన శిఖరం ఏది?**

1. ఆర్మకొండ    2. గాలికొండ
3. జింధగడ శిఖరం    4. సింగ్రం గుట్ట

**58. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ప్రకారం మే 2024 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రికార్డెడ్ ఫారెస్ట్ ఏరియా పరంగా దేశంలో 8వ స్థానంలో ఉంది. ఇది ........... చ.కి.మీ. కలదు.**

1. 34,258    2. 35,258
3. 36,258    4. 37,258

**జవాబులు :**
39)1, 40)2, 41)2, 42)2, 43)1, 44)4, 45)4, 46)3, 47)1, 48)3, 49)3, 50)4, 51)4, 52)4, 53)1, 54)1, 55)2, 56)3, 57)1, 58)4,

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

(గత వారం తరువాయి...)

**1. బ్రిక్స్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**

ఎ. షాంఘై  బి. మాస్కో
సి. న్యూఢిల్లీ  డి. జోహెన్నెస్‌బర్గ్
జవాబు ః ఎ

**2. బ్రిక్స్ సంస్థ యొక్క ప్రాథమిక లక్ష్యం ఈ క్రింది వానిలో ఏది ?**

ఎ. సభ్యదేశాలకు ఉమ్మడి కరెన్సీ ఏర్పాటు
బి. రక్షణ కోసం సైనిక కూటమి ఏర్పాటు చేయడం
సి. సభ్యదేశాల మధ్య అభివృద్ధిని, సహకారాన్ని సులభతరం చేయడం
డి. సభ్యదేశాల మధ్యనే స్వేచ్ఛా వ్యాపారాన్ని ప్రోత్సహించడం.
జవాబు ః సి

**3. 15వ బ్రిక్స్ సమ్మిట్‌లో చర్చించిన అంశాలు ఈ క్రింది వాటిలో ఏవి?**

ఎ. ఆఫ్రికాతో గ్లోబల్ ఎకనామిక్ రికవరీ మరియు పార్టనర్‌షిప్
బి. అంతరిక్ష పరిశోధన
సి. సుస్థిరవృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ
డి. సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఇన్నోవేషన్
జవాబు ః ఎ

**4. బ్రిక్స్ 15వ శిఖరాగ్ర సమావేశం ఎప్పుడు జరిగింది?**

ఎ. 22-24 ఆగష్టు 2023
బి. 24-26 ఆగష్టు 2023
సి. 26-28 ఆగష్టు 2023
డి. 31, ఆగష్టు 2023

**5. బ్రిక్స్ 15వ (2023) సమ్మిట్‌కు ఎవరు హాజరు కాలేదు?**

ఎ. నరేంద్రమోడి  బి. అధ్యక్షుడు జి 11
సి. రమాఫోసా  డి. వ్లాదిమిర్ పుతిన్
జవాబు ః డి

**6. బ్రిక్స్ సమ్మిట్ అనేది సభ్యదేశాలు వివిధ అంశాలపై చర్చించే కార్యక్రమం. అయితే ఈ క్రింది వానిలో బ్రిక్స్ సమావేశాలలో సాధారణ చర్చనీయాంశం ఏమిటి?**

ఎ. విద్య, వైద్యపరమైన సమస్యలు
బి. సైనికపరమైన పొత్తులు
సి. పర్యావరణ సమస్యలు
డి. అంతరిక్ష పరిశోధనా అంశాలు.
జవాబు ః సి

**7. బ్రిక్స్ అనే పదాన్ని మొదటి ఉపయోగించిన వారు ఎవరు ?**

ఎ. జిమ్ ఓ నీల్  బి. రమాఫోసా
సి. డాగ్ హమ్మర్ సీల్డ్  డి. నరేంద్రమోడీ
జవాబు ః ఎ

8. 15వ బ్రిక్స్ సమ్మిట్ 2023లో ఎక్కడ జరిగింది?

ఎ. మాస్కో  బి. న్యూఢిల్లీ
సి. షాంఘై  డి. జోహన్నెస్ బర్గ్
జవాబు ః డి

**9. 15వ బ్రిక్స్ సమ్మిట్ 2023కు ఎవరు అధ్యక్షత వహించారు?**

ఎ. సిరిల్ రమా ఫోసా  బి. నరేంద్రమోడీ
సి. వ్లాదిమిర్ పుతిన్  డి. జిన్పింగ్
జవాబు ః ఎ

**10. మొదటి బ్రిక్స్ సదస్సు ఏ సంవత్సరంలో జరిగింది?**

ఎ. 2006  బి. 2007
సి. 2008  డి. 2009
జవాబు ః డి

**11. ప్రభుత్వ వ్యయం కంటే ప్రయివేటు వ్యయం అధికంగా ఉన్న ప్రణాళిక ఈ కింది వానిలో ఏది?**

ఎ. 6వ ప్రణాళిక  బి. 8వ ప్రణాళిక
సి. 10వ ప్రణాళిక  డి. 12వ ప్రణాళిక
జవాబు : బి

**12. 8వ ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు కింది వానిలో ఎవరు ?**

ఎ. ప్రణబ్ ముఖర్జీ  బి. మధు దండావతే
సి. కె.సి. పంత్
డి. మాంటెంక్ సింగ్ అహ్లూ వాలియా
జవాబు : ఎ




**14. సాంఘికన్యాయం, సమానత్వంతో కూడిన ఆర్థికవృద్ధి ఏ ప్రణాళిక లక్ష్యం?**

ఎ. 10వ ప్రణాళిక  బి. 11వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక  డి. 9వ ప్రణాళిక
జవాబు : డి

**15. 9వ పంచవర్ష ప్రణాళిక అమలు సమయంలో భారత ప్రధాని ఎవరు?**

ఎ. అటల్ బిహారీ వాజ్‌పేయి  బి. చరణ్ సింగ్
సి. మన్మోహన్ సింగ్  డి. చంద్రశేఖర్
జవాబు : ఎ

**16. రైతులకు ఋణ సౌకర్యం కల్పించడం కోసం ఏర్పాటైన కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) సిస్టమ్ ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**

ఎ. 1995 సం.  బి. 1999 సం.
సి. 1998 సం.  డి. 1999-2000 సం.
జవాబు : సి

**17. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకోసం ఏర్పాటైన సర్వశిక్షా అభియాన్ ఏ ప్రణాళికలో అమలు చేసారు?**

ఎ. 8వ ప్రణాళిక
బి. 9వ ప్రణాళిక
సి. వార్షిక ప్రణాళిక కాలంలో
డి. 12వ ప్రణాళిక
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# GENERAL ENGLISH for All Competitive Exams

## SPOT THE ERROR

01. He said that he had forgot to lock the door before leaving.
(a) to lock the door
(b) He said that (c) he had forgot
(d) before leaving

02. It turned out to be the noisy park party anybody had ever attended.
(a) No error
(b) the noisy park party
(c) anybody had ever attended.
(d) It turned out to be

03. This story is quite interesting, but I have read much interesting stories than this.
(a) much interesting stories than this.
(b) but I have read (c) No error
(d) This story is quite interesting

04. The most talented of these three boys are my friend's son.
(a) of these three boys
(b) No error
(c) The most talented
(d) are my friend's son

05. As soon the gun shot was heard, people ran out in panic.
(a) As soon the
(b) in panic (c) People ran out
(d) gun shot was heard

06. The mall just opened and the visitors arrived now.
(a) The mall has just opened and the visitors have arrived
(b) The mall has just opened and the visitors have arrived
(c) The mall just opens and the visitors have arrives
(d) The mall has just opening and the visitors are arriving

07. After the thieves/had left,/ George crept slow/out of his room.
(a) had left (b) After the thieves
(c) out of his room
(d) George crept slow

08. When you are under signficant stress, it is hardly to process details and nuances.
(a) significant stress, it is hardly
(b) to process details and nuances
(c) When you are under
(d) No error

09. The reduced air pressure on airline flights can lessen the amount of oxygen in passengers' blood for twenty-five percent.
(a) The reduced air pressure on airline flights (b) No error
(c) in passengers' blood for twenty-five percent
(d) can lessen the amount of oxygen

10. Marine vertebrates are / valuable for / many reasons.
(a) valuable for (b) No error
(c) many reasons
(d) Marine vertebrates are

11. In many places, restoring mangrove forests can be an extreme effective strategy.
(a) forests can be an
(b) No error
(c) In many places, restoring mangrove
(d) extreme effective strategy

12. Aid workers have delivered vast quantities of food on the refugee camps.
(a) No error
(b) vast quantities of food
(c) on the refugee camps
(d) Aid workers have delivered

13. Sometimes I act / like a fool, and she has / to step into save me.
(a) Sometimes I act
(b) like a fool and she has
(c) No error
(d) to step into save me

14. The telecom growth story is a important component of the broader story of India.
(a) No error
(b) The telecom growth story is
(c) the broader story of India.
(d) a important component of

15. A man tends to one / of the horses after it's / training at a stud farm.
(a) of the horses after it's
(b) A man tends to one
(c) No error
(d) training at a stud farm

ANSWERS

01. c 02. b 03. a 04. d 05. a
06. a 07. d 08. a 09. c 10. b
11. d 12. c 13. d
14. d 15. a



KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



### నదీ జీవన విధానం

**గోదావరి నది :**

❍గోదావరి నది మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గల త్రయంబకేశ్వరం వద్ద బ్రహ్మగిరి కొండలలో ప్రారంభమైనది.

❍గోదావరి నది పొడవు - 1465 కి.మీ.

❍గోదావరి నది పరివాహక ప్రాంతం 3,12,812 చ.కి.మీ.

❍భారతదేశ భూభాగంలో 10వ వంతు

❍తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి జిల్లాలలో గోదవరి నది ప్రవహించుచున్నది.

❍నిర్మల్-జగిత్యాల, నిర్మల్-నిజామాబాద్, మంచిర్యాల-జగిత్యాల, మంచిర్యాల-పెద్దపల్లి జిల్లాలను గోదావరి నది వేరు చేస్తుంది.

❍గోదావరి నది మూడు పాయలుగా విడిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాలోని అంతర్వేది, యానాం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

**మత్స్యకారులు :**

❍మత్స్యకారులకు నది జీవనాధారం.

❍చేపలు పట్టడానికి మత్స్యకారులు తెడ్డు పడవలు కానీ, మర పడవలు కానీ వాడతారు.

❍వీరు నైపుణ్యంతో శ్రమించినప్పుడే చేపలు దొరుకుతాయి. రకరకాల చేపలను, పీతలను, రొయ్యలను వలలు వేసి పడతారు.

❍మత్స్యకారుల శ్రమ ఫలితంగానే మనము ఎంతో పోషకాలున్న చేపల్ని ఆహారంగా తీసుకోగలుగుతున్నాము.

**నదీ రవాణా :-**

❍గోదావరి నది మత్స్యకారులకే కాకుండా పడవలు నడిపేవారికి కూడా ఉపాధికి దోహదపడుతుంది.

❍నదీ తీరాల్లో విహరించే పర్యాటకులకు నది అందాలు, తీర ప్రాంతాలను చూపిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించేలా వారికి అందిస్తున్నారు.

❍గోదావరి నదిలో వేలాది మంది పర్యాటకులు భద్రాచలం-పేరంటాలపల్లి మధ్య పాపికొండల నడుమ లాంచీలలో విహారం చేస్తుంటారు.

❍నదీ తీర గ్రామాలవారు పడవలపై ప్రయాణం చేస్తారు.

❍గోదావరి నదిపై లాంచీలను తెలంగాణ టూరిజం శాఖ వారు నడుపుతున్నారు.

**గోదావరి నది-ఆనకట్టలు :-**

❍గోదావరి పై మొదటి డ్యాం గంగాపూర్ (మహారాష్ట్ర) వద్ద ఉంది.

❍జయక్‌వాడి, మహారాష్ట్ర

❍శ్రీరాంసాగర్, దేవాదుల ఎత్తిపోతల పథకం, తెలంగాణ

❍ధవళేశ్వరం, ఆంధ్రప్రదేశ్.

❍ఈ ఆనకట్టలు సాగు, త్రాగునీటితో పాటు వరదల నివారణకు, విద్యుత్ ఉత్పాదనకు ఉపయోగపడుతున్నాయి.

❍గోదావరి నీటితో మహారాష్ట్ర, తెలంగాణలో చెరుకు, వరి, ప్రత్తి, పొగాకు, మిరప, పండ్లతోటలు పండుతున్నాయి.

**నదులు - నాగరికతలు :-**

ప్రపంచంలో మానవ నాగరికతలు, నదీ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చెందాయని, నదీ పరిసరాల్లో జరిపిన పురావస్తు తవ్వకాలలో అనేక కట్టడాలు బయటపడ్డాయి.

**మహారాష్ట్రలోని ఆధ్యాత్మిక కేంద్రాలు :-**

1. నాసిక్ ప్రముఖ కుంభమేళ కేంద్రం
2. త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం
3. నాందేడ్ లోని ప్రఖ్యాత సబ్‌ఖండ్ గురుద్వారా

**తెలంగాణలోని ఆధ్యాత్మిక కేంద్రాలు :-**

1. జ్ఞాన సరస్వతి దేవాలయం, బాసర
2. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, ధర్మపురి
3. రామాలయం, భద్రాచలం
4. గౌతమేశ్వర దేవాలయం, మంథని.

గోదావరినదికి పన్నెండేళ్ళకు ఒకసారి పుష్కరాలు వస్తాయి.

**గోదావరి నది - పరిశ్రమలు :**

❍రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా 2,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది.

❍భద్రాచలం పేపర్ మిల్లు, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, విజ్జేశ్వరంలో సహజవాయువుతో విద్యుత్ కేంద్రం గోదావరి నీటిపై ఆధారపడిన పరిశ్రమలు.

**కాలుష్యం :-**

❍నదికి సమీపంలో ఉన్న పరిశ్రమలు విద్యుత్ కేంద్రం నుండి వచ్చే వ్యర్థాలు నదిలో కలుస్తున్నాయి.దీనివల్ల నదిలోని జలచరాలకు, నదిలోని నీరు కాలుష్యానికి గురవుతున్నాయి.

❍సందర్శకులు ప్లాస్టిక్, బాటిళ్ళు, కవర్లు నదిలో వేయడం, నదిలో గుర్రపుడెక్క ఆకు నిండుగా పెరగడం కూడా నది కాలుష్యానికి కారణాలు.

❍నదిలోని నీరు కాలుష్యానికి గురికావడం వల్ల నదులలో నివసించే జలచరాలు, నీటి మొక్కలు చనిపోతున్నాయి.

**కరువు, వరదలు :-**



## నదీ జీవన విధానం

❍నదీ పరివాహక ప్రాంతంలో వర్షాలు పడకపోతే గోదావరి నీటి ప్రవాహం ఉండదు. దీనివల్ల గోదావరి జలాశయాల్లో నీటిమట్టం అడుగంటిపోయి పంటలకు నీరు అందదు. దీనివల్ల కరువు సంభవించి రైతు కుటుంబాలు నష్టపోతాయి.

❍నదీ పరివాహక ప్రాంతంలో వర్షాలు ఎక్కువ కురిసినపుడు వరదలు వస్తాయి.

❍ఈ ప్రాంతాలు ముంపుకు గురి అయ్యి పంట నీట మునగడం, నది, వాగు-వంకలు పొంగి ప్రవహించినపుడు రోడ్లు, రైలు, జలరవాణాకు ఆటంకం ఏర్పడుతుంది.

❍వరదలు వల్ల లక్షలాది క్యూసెక్కుల నీరు వృధాగా సముద్రంలో కలుస్తుంది.

❍వరదలు వచ్చినపుడు నదీతీర గ్రామాలు నీట మునగకుండా కరకట్టలు నిర్మిస్తారు.

❍కరకట్టలు నిర్మించడం వలన వరదనీటి నుండి గ్రామాలను కాపాడుతాయి.

**నమూనా ప్రశ్నలు**

**1. గోదావరి నది గురించి సరి అయిన వాక్యాలను గుర్తించండి?**
ఎ. మహారాష్ట్రలోని నాసిక్‌లో గల అజంతా ఎల్లోరా గుహల్లో జన్మిస్తుంది.
బి. ఈ నది మొత్తం పొడవు 1465 కి.మీ.
సి. గోదావరి నదీ పరివాహక ప్రాంతం 3,12,872 చ.కి.మీ.
డి. భారతదేశ భూభాగంలో ఈ నది 10వ వంతు ఉంటుంది.
1. ఎ,బి,సి మాత్రమే 2. బి,సి,డి మాత్రమే
3. ఎ,బి,డి మాత్రమే 4. ఎ,బి,సి,డి

**2. తెలంగాణలో గోదావరి నది వాలు ఏ విధంగా ఉంటుంది?**
1. తూర్పు వాలుగా ప్రవహిస్తుంది.
2. ఉత్తర వాలుగా ప్రవహిస్తుంది
3. దక్షిణ వాలుగా ప్రవహిస్తుంది
4. పడమర వాలుగా ప్రవహిస్తుంది.

**3. గోదావరి నది మన రాష్ట్రంలోకి బాసర వద్ద ప్రవేశిస్తుంది. 'బాసర' ఏ జిల్లాలో ఉంది?**
1. భద్రాద్రి, కొత్తగూడం
2. కొమురం భీం, ఆసిఫాబాద్
3. నిర్మల్ 4. ఆదిలాబాద్

**4. కృష్ణా నదికి ఏ దిక్కులో విజయవాడ నగరం ఉంది?**
1. పడమర ఒడ్డున 2. తూర్పు ఒడ్డున
3. దక్షిణ ఒడ్డున 4. ఉత్తర ఒడ్డున

**5. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ గోదావరి నీటిపై ఆధారపడిన పరిశ్రమ
కారణం (ఆర్) - రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ ఉత్పత్తి సామర్థ్యం 2600 మెగావాట్లు
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**6. గౌతమేశ్వరాలయం తెలంగాణలోని ఏ ప్రాంతంలో కలదు?**
1. బాసర 2. ధర్మపురి
3. భద్రాచలం 4. మంథని

**7. క్రింది వాటిని జతపరుచుము**
1. గంగాపూర్ డ్యాం ఎ. రాజమండ్రి
2. శ్రీరాం సాగర్ బి. జయశంకర్ భూపాలపల్లి
3. దేవాదుల ఎత్తిపోతల పథకం సి. నిజామాబాద్
4. దవళేశ్వరం డి. నాసిక్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**8. చేపలు పట్టేవారికి క్రింది సమయాలలో నష్టాలు కలుగుతాయి?**
ఎ. వరదలు వచ్చినపుడు
బి. తుఫానులు వచ్చినపుడు
సి. నది ఎండిపోయినపుడు
1.ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**9. గోదావరి నదిపై మొదటి డ్యాం ఎక్కడ నిర్మించారు?**
1. గంగాపూర్ 2. రామాపూర్
3. బాసర 4. రంగాపూర్

**10. గోదావరి నది ఈ క్రింది పేర్కొన్న ఏ రెండు జిల్లాలను వేరు చేస్తుంది?**
1. జగిత్యాల, నిజామాబాద్
2. జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం
3. జగిత్యాల, నిర్మల్
4. నిజామాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం.

**11. గోదావరి నది తెలంగాణ రాష్ట్రంలోకి ఏ ప్రాంతం-జిల్లాలోకి ప్రవేశిస్తుంది?**
1. బాసర-నిజామాబాద్
2. కందకుర్తి-నిజామాబాద్
3. తంగడి-మహబూబ్‌నగర్
4. కుకునూర్-భద్రాద్రి కొత్తగూడెం.

**12. క్రింది వాటిలో సరియైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఆనకట్టల వల్ల వరదలను నియంత్రిస్తాయి.
బి. విద్యుత్ ఉత్పాదనకు ఉపయోగపడతాయి.
సి. లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తాయి.
డి. త్రాగునీటిని అందిస్తాయి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**13. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - ప్రపంచంలో మానవ నాగరికతలు నదీ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చెందాయి.
కారణం (ఆర్) - త్రాగునీరు, సాగునీరు మానవులకు ముఖ్యమైన జీవన వనరుగా నదులు ఉపయోగపడ్డాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**14. గోదావరి నది బంగాళాఖాతంలో కలుస్తున్న ప్రాంతం?**
ఎ. అంతర్వేది బి. నరసాపురం
సి. సాగరసంగమం
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**15. గోదావరి తీరాన మహారాష్ట్రలోని ఆధ్యాత్మిక కేంద్రాలను గుర్తించండి.**
ఎ. నాసిక్ కుంభమేళ కేంద్రం
బి. త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం
సి. గౌతమేశ్వరాలయం
డి. సచ్‌ఖండ్ గురుద్వారా
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి మరియు డి

**16. గోదావరి నీటిపై ఆధారపడిన పరిశ్రమలను గుర్తించండి**
ఎ. భద్రాచలం పేపర్ మిల్లు
బి. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్
సి. విజ్జేశ్వరం సహజ వాయువు విద్యుత్ కేంద్రం
డి. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)4,
5)1, 6)4, 7)2, 8)3,
9)1, 10)3, 11)2, 12)4,
13)1, 14)3, 15)4, 16)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. మొబైల్ నెంబర్ పోర్టబిలిటీ నిబంధనలకు చేసిన సవరణలు ఎప్పటి నుంచి అమల్లోకి రానున్నాయి?**
1. జులై 1,2024 2. జులై 15,2024
3. జూన్ 30,2024 4. ఆగష్టు 15, 2024

**2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ పదవికి ఇటీవల ఎవరిని ఎంపిక చేయడం జరిగింది?**
1. చల్లా శ్రీనివాసులు శెట్టి
2. చల్లా రామచంద్రన్
3. అజయ్ సింగ్ 4. రాజీవ్ కుమార్

**3. టెన్నిస్‌చరిత్రలో అత్యధిక గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ నెగ్గిన ప్లేయర్‌మార్గరెట్ కోర్ట్ ఏదేశానికి చెందినవారు?**
1. అమెరికా 2. ఆస్ట్రేలియా
3. జపాన్ 4. సెర్బియా

**4. ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక కూటమినార్త్ అట్లాంటిక్ ట్రిటి ఆర్గనైజేషన్ (నాటో) తదుపరి సెక్రటరీ జనరల్‌గా నియమితులైన డచ్ ప్రధానమంత్రి మార్క్ రుట్టే. ఏ తేదీన బాధ్యతలు చేపట్టనున్నారు?**
1. 2024 ఆగష్టు 1
2. 2024 సెప్టెంబర్ 5
3. 2024 అక్టోబర్ 1
4. 2024 నవంబర్ 4

**5. ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు కనీసం 5% శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది?**
1. ఆంధ్రప్రదేశ్ 2. తెలంగాణ
3. కేరళ 4. ఉత్తర్ ప్రదేశ్


**6. భారతీయ న్యాయ సంహిత చట్టానికి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**
1. 358 విభాగాలు, 511 సెక్షన్లు కలవు
2. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్షా అదినియం జూన్ 30 అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయి.
3. 1&2 సరైనవి
4. 1 సరైంది, 2 సరికానిది.

**7. ఇటీవల విదేశీ వ్యవహారాల శాఖ నూతన కార్యదర్శిగా నియమితులైన విక్రమ్ మిశ్రీ ఏ తేదీన బాధ్యతలు చేపట్టనున్నారు?**
1. 2024 జులై 15
2. 2024 ఆగష్టు 12
3. 2024 జూన్ 20
4. 2024 జులై 10

**8. కామన్వెల్త్ కథానికల పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకున్న సంజనా ఠాకూర్ ఏప్రాంతానికి చెందినవారు?**
1. ముంబై 2. ఢిల్లీ
3. బెంగళూరు 4. కోల్ కత్తా

**9. ప్రపంచంలో తొలి రాబందుల కన్జర్వేషన్, బ్రీడింగ్ సెంటర్‌ను భారతదేశంలో ఇటీవల ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది?**
1. కేరళ 2. మధ్యప్రదేశ్
3. ఉత్తరప్రదేశ్ 4. అస్సాం

**10. సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం సంసిద్ధమయ్యే అభ్యర్థుల కోసం నిర్మాణ్ పోర్టల్ ను ఇటీవల ఎవరు ఆవిష్కరించడం జరిగింది?**
1. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ




2. రాష్ట్రపతి ద్రౌపది మరుము
3. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి జి కిషన్ రెడ్డి
4. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్

**11. ఇటీవల కాలంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు కు (సీబీడీటి ) కొత్త చైర్మన్‌గా ఎంపికైన వారు?**
1. రవి అగర్వాల్
2. రాజ్ కుమార్ అగర్వాల్
3. అరుణ్ కుమార్
4. రాజేంద్రప్రసాద్ కుమార్

**12. ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదిన మొదటి భారతీయ మాతృమూర్తిగా రికార్డు సృష్టించిన తన్వి చవాన్ దేవరే ఏ రాష్ట్రానికి చెందినవారు?**
1. మధ్యప్రదేశ్ 2. మహారాష్ట్ర
3. కర్ణాటక 4. ఉత్తర ప్రదేశ్

**13. ఆదిత్య L-1కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
1. సూర్యుడిపై పరిశోధన కోసం భారత్ ప్రయోగించిన తొలి వ్యోమ నౌక
2. సూర్యుడు భూమి వ్యవస్థలోని L-1 బిందువు చుట్టూ తొలి పరిభ్రమానాన్ని పూర్తి చేసింది.
3. ఒక పరిభ్రమణం పూర్తి కావడానికి 178 రోజుల సమయం పడుతుంది.
4. ఫిబ్రవరి 22న, జూన్ 7 న ఆదిత్య ఎల్ వన్ గమనంలో అవసరమైన సర్దుబాట్లు ఇస్రో శాస్త్రవేత్తలు చేయడం జరిగింది.
1. 1,2 మాత్రమే 2. 1,3 మాత్రమే
3. 1,4 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**14. ఇటీవల టెల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో ఒక సరికొత్త కప్ప జాతిని భారత జంతు పరిశోధన విభాగ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రంలో కలదు?**
1. అరుణాచల్ ప్రదేశ్ 2. మిజోరం
3. నాగాలాండ్ 4. ఉత్తర ప్రదేశ్

**15. షాంగై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశం ఇటీవల ఎక్కడ నిర్వహించడం జరిగింది?**
1. ఆఫ్ఘనిస్తాన్ 2. కజకిస్తాన్
3. పాకిస్తాన్ 4. బెలూచిస్థాన్

**16. తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా పథకం పై అధ్యయనం చేసి విధి విధానాల రూపకల్పనకు. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి చైర్మన్ గా ఎవరిని నియమించడం జరిగింది?**
1. కోమటిరెడ్డి వెంకటరెడ్డి
2. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
3. శ్రీధర్ బాబు 4. భట్టి విక్రమార్క

**17. ఇటీవల ప్రపంచకప్ ను గెలిచిన భారత జట్టుకు బీసీసీఐ ఎన్ని కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది?**
1. 125 కోట్లు 2. 120 కోట్లు
3. 115 కోట్లు 4. 100 కోట్లు

**18. ప్రతిష్టాత్మకమైన విశ్వంభర డాక్టర్ సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపికైన శివ శంకరి ఏ రాష్ట్రానికి చెందినవారు?**
1. కేరళ 2. ఆంధ్రప్రదేశ్
3. తమిళనాడు 4. తెలంగాణ

**19. దేశంలో వివిధ రాష్ట్రాలలో 2019-23 మధ్య పులుల దాడి కారణంగా ఎంతమంది మృత్యువాత పడ్డారని కేంద్ర పర్యావరణ అటవి మంత్రిత్వ శాఖ వెల్లడించింది?**
1. 310 2. 300
3. 315 4. 200

**20. ప్రపంచ వాయు నాణ్యత నివేదిక 2023 ప్రకారం ప్రపంచంలో మూడు అత్యంత కాలుష్య దేశం?**
1. చైనా 2. జపాన్
3. అమెరికా 4. భారత్

**21. పుట్టుకతో వచ్చే లోపాలు గుట్టు తేల్చేందుకు పిండం ఏర్పడే విధానాన్ని తొలిసారిగా చిత్రీకరించినటువంటి పరిశోధకులు ఏ దేశానికి చెందినవారు?**
1. అమెరికా 2. ఆస్ట్రేలియా
3. కెనడా 4. చైనా

**22. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా త్రీడీ హోలో గ్రామ్స్ తో కరెన్సీ నోట్లను ముద్రించిన దేశం?**
1. జపాన్ 2. జర్మనీ
3. చైనా 4. రష్యా

**23 దేశంలో పేదరికం 2011-12 లో 21.2% ఉండగా 2022-24 మధ్య ఎంత శాతానికి పరిమితమైందని. ఆర్థిక మేదో సంస్థ ఎన్ సీ ఏ ఈ ఆర్ వెల్లడించింది?**
1. 7.5% 2. 8.5%
3. 6.5% 4. 9.5%

**24. ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వారు?**
1. సుజాత సౌనిక్ 2. సుచిత్ర సౌనిక్
3. సుహాస్ సౌనిక్ 4. ఎవరు కాదు

**25. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా బాధ్యతలు చేపట్టిన వారు?**
1. సుదర్శన్‌రెడ్డి 2. మధుసూదన్‌రెడ్డి
3. శ్రీనివాసులురెడ్డి 4. సురేంద్రరెడ్డి

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)1 | 3)2 | 4)3 | 5)2 | 6)3 |
| 7)1 | 8)1 | 9)3 | 10)3 | 11)1 | 12)2 |
| 13)4 | 14)1 | 15)2 | 16)4 | 17)1 | 18)3 |
| 19)3 | 20)4 | 21)2 | 22)1 | 23)2 | 24)1 |
| 25)1 | | | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CODING-DECODING

(గత వారం తరువాయి...)

❖ కోడ్ భాషలో ఇచ్చిన పదములో EXAMINATION కు నెంబర్స్ కోడ్ చేయండి?

ఎ. 5,24,1,13,9,14,1,20,9,15,13
బి. 5,24,13,1,9,14,1,20,9,15,14
సి. 5,24,1,13,14,9,1,20,9,13,15
డి. 5,24,1,13,15,9,1,20,9,13,14

సొల్యూషన్ :

ఇచ్చిన పదములో
EXAMINATION
E = 5
X = 24
A = 1
M = 13
I = 9
A = 1
I = 9
N = 14
N = 14
T = 20
O = 15

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| N | O | P | Q | R | S | T | U | V | W | X | Y | Z |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |

| E | X | A | M | I | N | A | T | I | O | N |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 24 | 1 | 13 | 9 | 14 | 1 | 20 | 9 | 15 | 14 |

జవాబు : 5,24,13,1,9,14,1,20,9,15,14

❖ కోడ్ భాషలో DELHI కి నెంబర్ కోడింగ్ రాయండి.

ఎ. 5,4,12,8,9 బి. 4,5,8,12,9
సి. 4,5,12,8,9 డి. 4,5,12,9,8

సొల్యూషన్ : ఇచ్చిన పదములో
D = 4 E = 5
L = 12 H = 8 I = 9

| D | E | L | H | I |
|---|---|---|---|---|
| 4 | 5 | 12 | 8 | 9 |

జవాబు : 4,5,12,8,9

❖ కోడ్ భాషలో COMPETITIVE ను 0 12 10 13 2 17 6 17 6 19 2 గా రాస్తే ENVIRONMENT ను ఎలా రాయాలి?

A) 2 11 19 6 15 12 11 10 2 11 17
B) 2 11 18 6 15 12 11 10 2 12 17
C) 2 11 19 7 16 13 11 10 2 11 17
D) 2 11 19 7 17 14 12 10 2 1 17


సొల్యూషన్ : ఇచ్చిన పదములో COMPETITIVE ను 0 12 10 13 2 17 6 17 6 19 2; గా రాస్తే

C----> 3-3 =0
O----> 15-3 =12
M---->13-3 = 10
P---->16-3 = 13
E---->5-3 = 2
T---->20-3 = 17
I---->9-3 = 6
T---->20-3 =17
I---->9-3 = 6
V---->22-3 =19
E---->5-3 = 2

కోడ్ భాషలో ప్రతి సంఖ్య 3చే తీసివేయబడింది. అలాగే.. ENVIRONMENT

E --> 5-3 = 2
N -->14-3 = 11
V -->22-3 = 19
I -->9-3 = 6
R -->18-3 =15
O -->15-3 = 12
N -->14-3 = 11
M -->13-3 = 10
E -->5-3 = 2
N -->14-3 = 11
T -->20-3 = 17

జవాబు : 2 11 19 6 15 12 11 10 2 11 17



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జూలై 1 - జూలై 7**

- ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా మసూద్ పెజెష్కియాన్ ఎన్నికయ్యారు.
- యూకే నూతన ప్రధానిగా కీర్ స్టార్మర్ నియమితులయ్యారు. సార్వత్రిక ఎన్నికల్లో స్టార్మర్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. 650 మంది సభ్యులు ఉండే హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేబర్ పార్టీ 412 స్థానాలను కైవసం చేసుకుంది. కన్జర్వేటివ్ పార్టీ కేవలం 121 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. లిబరల్ డెమోక్రాట్లు 71 స్థానాల్లో విజయం సాధించారు.
- బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో విజేతగా నిలిచిన లేబర్‌పార్టీ అభ్యర్థి కైర్ స్టార్మర్, ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ లను ప్రధాని నరేంద్రమోదీ అభినందించారు.
- ఇజ్రాయెల్‌పై లెబనాన్ తీవ్రవాద దళం హెజ్బొల్లా దాడిచేసింది. సుమారు 200 రాకెట్లను ఇజ్రాయెల్ మిలిటరీ స్థావరాలపై ప్రయోగించినట్లు పేర్కొంది.
- త్రీడీ హెూలోగ్రామ్స్ సెక్యూరిటీ ఫీచర్‌తో ఉన్న కొత్తగా ముద్రించిన 10 వేల యెన్, 5 వేల యెన్, 1000 యెన్ నోట్లు జపాన్‌లో చలామణిలోకి వచ్చాయి. నకిలీ నోట్ల బెడదను అరికట్టేందుకు.. సరికొత్త సెక్యూరిటీ ఫీచర్స్‌తో జపాన్ కొత్త కరెన్సీ నోట్లను తీసుకొచ్చింది.
- చైనాలోని తైన్‌జిన్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు మానవ మెదడు కణాలను ఉపయోగించి ఒక హ్యూమనాయిడ్ రోబోను తయారుచేశారు.
- శ్రీలంక తమిళ నేత ఆర్ సంపంధన్ (91) కన్నుమూశారు.
- చైనాకు చెందిన రెండు నిఘా నౌకలు శ్రీలంక పోర్టుల్లో ఉండటంపై గతంలో భారత్, అమెరికా ఆందోళన వ్యక్తం చేశాయి. శ్రీలంక నౌకాశ్రయాల వద్ద అలాంటి నౌకలను అనుమతించవద్దని కోరాయి. దీంతో గత ఏడాది జనవరిలో విదేశీ పరిశోధన నౌకల ప్రవేశాన్ని శ్రీలంక నిషేధించింది. ఐతే చైనా నౌకకు మినహాయింపు ఇవ్వటమేగాక, మరోవైపు వచ్చే ఏడాది నుంచి విదేశీ రిసెర్చ్ షిప్స్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీలంక నిర్ణయించటం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాష్ట్రీయం

**జూలై 1 - జూలై 7**

- విభజన సమస్యలపై చర్చించేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సమావేశమయ్యారు. అపరిష్కృతంగా ఉన్న విభజన సమస్యల పరిష్కారానికి మూడు దశల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని రెండు రాష్ట్రాల సీఎంలు ఈ సమావేశంలో నిర్ణయించారు.
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు.
- ఎయిర్ ఇండియా సంస్థ తన ప్రయాణికుల కోసం అందించే ఇన్‌ఫ్లైట్ మ్యాగజైన్ 'నమస్తే ఏఐ'లో తెలంగాణకు చెందిన మాలావత్ పూర్ణ చోటు దక్కించుకున్నది. 13 ఏండ్ల వయసులోనే పూర్ణ 2014లో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి రికార్డు సృష్టించింది.
- శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం యాఫి థియేటర్ సమీపంలో పురాతన శివలింగం బయటపడింది.
- ఆంధ్రప్రదేశ్‌లో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.





## జాతీయం

**జూలై 1 - జూలై 7**

- దేశంలో నిరుద్యోగం నానాటికీ పెరుగుతున్నదని, గ్రామీణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువ ఉన్నదని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సీఎంఐఈ) నిర్వహించిన సర్వేలో తేలింది. మే నెలలో 7 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్‌లో 9.2 శాతానికి పెరిగినట్టు సీఎంఐఈ వెల్లడించింది.
- గత ఏడాది జూన్‌లో 8.5 శాతంగా నిరుద్యోగ రేటు ఉండగా, ఈ జూన్‌లో 0.7 శాతం ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మే నెలలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగం జూన్‌లో 9.3 శాతానికి పెరిగింది. గత ఏడాది జూన్‌లో 8.8 శాతం ఉండగా, ఇప్పుడు 0.5 శాతం చేరింది. గ్రామీణ పురుషుల్లో నిరుద్యోగం మే నెలలో 5.4 శాతం ఉండగా జూన్‌లో 8.2 శాతానికి పెరిగింది. గ్రామీణ మహిళల్లో 12.0 శాతం నుంచి 17.1 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుదల కాస్త తక్కువగా ఉంది. మే నెలలో 8.6 శాతం నిరుద్యోగ రేటు ఉండగా జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది.
- పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రాజ్‌భవన్ ఉద్యోగిని సుప్రీం కోర్టులో సంచలన పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలో గవర్నర్లకు రక్షణ కల్పించడం వల్లే తనకు అన్యాయం జరిగినట్టు ఆమె చెప్పారు. ఈ మేరకు గవర్నర్ పదవిలో ఉన్నవారికి రక్షణ కల్పిస్తున్న ఆర్టికల్ 361(2)ను ఆమె పిటిషన్‌లో సవాల్ చేశారు. తనకు తగిన న్యాయం జరుగ దానికి ఈ విషయంలో సుప్రీంకోర్టు ప్రత్యేక మార్గ దర్శకాలు ఇవ్వాల్సిందిగా పిటిషనర్ అభ్యర్థించారు.




- రాష్ట్రపతికి, గవర్నర్‌కు వ్యతిరేకంగా అతని/ఆమె పదవీకాలంలో ఉన్నప్పుడు ఎటువంటి సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను అనుమతించకుండా రాజ్యాంగంలోని 361 (2) అధికరణం రక్షణ కల్పిస్తున్నది. దీనిపై కోర్టుల్లోనూ విచారణ జరుపడానికి వీల్లేదు.
- వాయు కాలుష్యం కారణంగా భారత్‌లో 2008-2019 మధ్య కాలంలో ఏటా 33 వేల మరణాలు సంభవించాయని లాన్సెట్ అధ్యయనం పేర్కొంది
- జార్ఖండ్ ముఖ్యమంత్రిగా జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) కార్య నిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సొరేన్ మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు.
- దేశీయ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ కూ యాప్ మూసివేశారు.
- హాథ్రాస్‌లో బోలే బాబా సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాటలో 121 మంది మృతిచెందారు.
- ఎల్-1 పాయింట్ వద్ద ఆదిత్య ఎల్-1 స్పేస్‌క్రాఫ్ట్ 178 రోజుల్లో హాలో కక్ష్యను పూర్తి చేసింది.
- మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) సుజాత సౌనిక్ బాధ్యతలు స్వీకరించారు.
- దేశంలో కొత్త న్యాయ చట్టాలు జులై 1 నుంచి అమలులోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష్య అధినియం(బీఎస్ఏ) ఇక నుంచి అమలులో ఉండనున్నాయి.
- కేరళలో బ్రెయిన్ ఈటింగ్ అమీబా పయ్యోలి కేసు జిల్లాలో నమోయింది.
- స్టెయిన్‌లెస్ స్టీల్, అల్యూమినియం వంట పాత్రలకు బీఎస్ఐ గుర్తును తప్పనిసరి చేశారు.

## విద్య, ఉద్యోగ సమాచారం



**అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల కౌన్సెలింగ్**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో రెండేళ్ల వ్యవసాయ, సేంద్రియ వ్యవసాయ డిప్లొమా కోర్సులతో పాటు మూడేళ్ల డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కూడా ఈ నెల 10, 11, 12వ తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. కౌన్సిలింగ్ షెడ్యూల్, విద్యార్థులు తీసుకురావాల్సిన సర్టిఫికెట్లు, ఫీజు వివరాల కోసం www.pjtsau.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

**నీట్ పీజీ పరీక్షల కొత్త షెడ్యూల్**

పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం గత నెల 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్ష వాయిదా పడింది. ఈ పరీక్షను రీషెడ్యూల్ చేసి ఈ నెల 11న రెండు షిఫ్టుల్లో పరీక్షను నిర్వహించనున్నట్లు ఎన్‌టిఏ వెల్లడించింది.

**గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల**

తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలను టీజీపీఎస్సీ జులై 7 విడుదల చేసింది. గ్రూప్ 1 ఫలితాలతోపాటు ఫైనల్ కీని కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది. రాష్ట్రంలో 563 గ్రూప్1 పోస్టుల భర్తీకి సంబంధించిన జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. మొత్తం 4,03,667 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 3,02,172 మంది (74.86 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహిస్తారు.

**ఏపీపీఎస్సీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితా - ధ్రువపత్రాల పరిశీలన**

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగ నియామకాలకు ఎంపిక చేసిన అభ్యర్థులకు సంబం



ధించిన ధ్రువపత్రాల పరిశీలన తేదీలు విడుదలయ్యాయి. జులై 23 నుంచి 25వ తేదీ వరకు విజయవాడలోని ఏపీపీఎస్సీ ఆఫీస్‌లో ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్లు, హెూమియో మెడికల్ ఆఫీసర్ల ఉద్యోగాలకు ఎంపికయిన వారికి ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తారు.

ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ వెల్లడించింది. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి శాంపిల్ టేకర్ ఉద్యోగాల భర్తీకి ప్రాథమికంగా ఎంపిక చేసిన అభ్యర్థులకు జులై 12వ తేదీన ధ్రువపత్రాల పరిశీలన ఏపీపీఎస్సీ కార్యాలయంలో నిర్వహిస్తారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ప్రాథమికంగా ఎంపిక చేసిన అభ్యర్థుల సెలక్షన్ లిస్ట్‌ను కూడా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

**టీజీపీఎస్సీ వార్డెన్ పోస్టులకు 56.94 శాతం మంది హాజరు**

తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో వసతి గృహ సంక్షేమాధికారి పోస్టులకు జూన్ 24 నుంచి 29 వరకు నిర్వహించిన పరీక్షలకు 56.94 శాతం మంది హాజరైనారు. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.45 లక్షల మంది దరఖాస్తు చేయగా, వీరిలో కేవలం 82,873 మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళాశిశు సంక్షేమశాఖల పరిధిలోని వసతి గృహాల్లో మొత్తం 562 అధికారులు, పిల్లల సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. డివిజనల్ ఎకౌంట్స్ అధికారుల (డీఏవో) పోస్టులకు జూన్ 30 నుంచి జులై 4 వరకు ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు కేవలం 33.72 శాతం మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు.

**టెట్ ఇకపై ఏడాదికి రెండు సార్లు**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఇకపై ఏడాదికి రెండు సార్లు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిర్ణయం తీసుకుంది. జూన్, డిసెంబర్ నెలల్లో నిర్వహించాలని, ఒక అభ్యర్థి ఎన్నిసార్లయినా టెట్ పరీక్ష రాసుకోవచ్చని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జీఓ 18 జారీ చేశారు. గతంలో ఏటా ఒకసారి టెట్ నిర్వహిస్తామని 2015లో జీఓ 36 జారీ చేసినా ఇప్పటి వరకు ఐదుసార్లు మాత్రమే పరీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2016, 2017లో టెట్ నిర్వహించారు. మళ్లీ 2022, 2023, 2024లో వరుసగా నిర్వహించారు.

సీబీఎస్ఈ ఏటా రెండుసార్లు సీటెట్ పరీక్ష నిర్వహిస్తోంది. అదే తరహాలో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాలని రాష్ట్రాలను ఆదేశించింది. టెట్ స్కోర్ వ్యాలిడిటీని జీవితకాలానికి పెంచింది. దీంతో ఒక్కసారి క్వాలిఫై అయితే మరోసారి రాయాల్సిన అవసరం లేదు. టెట్ మార్కులకు డీఎస్సీలో వెయిటేజీ ఉండటంతో ఇప్పటికే టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ స్కోర్ పెంచుకునేందుకు టెట్ రాసుకోవచ్చు.

**జాబ్ క్యాలెండర్‌పై తెలంగాణ సీఎం హామీ**

తెలంగాణలో నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ పై కీలక హామీ ఇచ్చారు. విద్యార్థి, యువజన నేతలు, అధికారులతో సీఎం రేవంత్ చర్చించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.